## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

శనివారం 3 అక్టోబర్ 2026 పేజీలు : 8


# మృత్యు వేదికలు

### 30 బ్లాక్ స్పాట్లలో ఏటా పెరుగుతున్న ప్రమాదాలు



ఖమ్మం

మితిమీరిన వేగం.. నిద్రమత్తు.. నిర్లక్ష్యం.. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యంతాగి వాహనాలు నడపటం.. ఇవన్నీ జిల్లాలో రహదారులపై మరణ మృదంగాన్ని మోగిస్తున్నా యి. రోడ్లపై గోతులు, ఇరుకు వంతెనలు, నిర్మాణంలో ఇంజినీరింగ్ లోపాలు తదితర కారణాలతో చోదకులు వాహనంపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు కారణమ వుతున్నారు. జిల్లాలోని 30 బ్లాక్‌స్పాట్లు బాధిత కుటుంబాలకు మాయని గాయాలు చేస్తూ ఉన్నాయి.



### 12 గంటలు కరెంట్ ఇస్తున్నామని

# నిరూపిస్తారా...!

అప్రకటిత కోతలతో రైతుల జీవితాలతో చెలగాటం వద్దు.

48 గంటలలో ప్రభుత్వం స్పందించకుంటే సత్తా చూపిస్తాం.

కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి.

### రాజ్యాంగ విరుద్ధంగా

# ఈసీఐ

ఎలక్షన్ కమిషన్ తీరుపై ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో డిసెంబర్ 8న ఖమ్మంలో భారీ ర్యాలీ.

ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో సమర శంఖం

ఎలక్షన్ కమిషన్ ప్రవర్తన, ఓట్ల చోరీకి నిరసనగా ఈ నెల 2 నుంచి 8 వరకు నిరసన కార్యక్రమాలు

పెవిలియన్ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 10 వేల మందితో ర్యాలీ

అఖిలపక్ష సమావేశంలో తీర్మానం

విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్


2





# రోడ్డు పూర్తయినా... రాకపోకలు బంద్

- భూ వివాదంతో మోటమర్రి-- గోవిందాపురం రహదారి
- ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- రెండు గ్రామాల రాకపోకలకు అడ్డంకిగా మారిన రహదారి
- అధికారులు తక్షణమే స్పందించి పరిశీలించాలి
- కోరుతున్న ఇరు గ్రామాల ప్రజలు



# రాజ్యాంగ విరుద్ధంగా ఈసీఐ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఒత్తిళ్లకు తలొగ్గి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ఓటర్ల ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం 'ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు, అఖిలపక్ష నాయకులతో కలిసి శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు ఈసీ తీరును,మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

**నిరసన కార్యక్రమాల వివరాలు**

అక్టోబర్ 3, 4న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఇండియా కూటమి పార్టీల సమన్వయంతో సమావేశాలు, విలేకరుల సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తారు.అక్టోబర్ 5, 6, 7 న ఖమ్మం నగరంతో పాటు మండల, గ్రామ స్థాయిలో గోడపత్రికలు, పాంప్లెట్లు, మైకుల ద్వారా ఎలక్షన్ కమిషన్ అక్రమాలను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపడతారు.అక్టోబర్ 8న భారీ నిరసన ర్యాలీ: నిరసన కార్యక్రమాల్లో భాగంగా 8వ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు దాదాపు 10,000 మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ముఖ్యంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ బీజేపీ తొత్తుగా మారి, ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్నారని సత్యనారాయణ గౌడ్ అఖిలపక్ష నాయకులతో కలిసి ఆరోపించారు. సీఈసీ తక్షణమే రాజీనామా చేయాలని లేదా ఆయనను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, అఖిల పక్షాల బాధ్యులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం మేరకు జిల్లా లోని అన్ని పార్టీల నాయకులు ,కార్యకర్తలు,ప్రజాస్వామిక వాదులు, భావి భారత్ విద్యార్థులు,యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలని అఖిల పక్ష నాయకులు పత్రికా విలేఖరుల సమావేశంలో పత్రికా ముఖంగా కోరారు.ఈ సమావేశంలో అర్బన్ జిల్లా కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ చౌదరి సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సీపీఐ (న్యూ డెమోక్రసీ) రాష్ట్ర నాయకులు అవునూరి మధు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, టీజేఎస్ నాయకులు గోపగని శంకర్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) యన్ తిరుమలరావు,సీసీఏ బాధ్యులు రవిమారుతి ,బాబు తదితర భాగస్వామ్య పక్షాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు పూర్తయినా.. రాకపోకలు బంద్



**బోనకల్, అక్టోబర్ 2(ప్రజా జ్యోతి):** లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించి కళ్లముందే తారు రోడ్డు మెరిసిపోతున్నా.. ఆ దారిలో వెళ్లలేని దుస్థితి నెలకొంది. రోడ్డు పనులైతే పూర్తయ్యాయి గానీ, భూ వివాదం మూలంగా రాకపోకలకు మాత్రం మోక్షం లభించడం లేదు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మోటమర్రి నుంచి గోవిందాపురం(ఎ) వరకు రూ.422.15 లక్షల వ్యయంతో చేపట్టిన 4.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం ఇటీవల పూర్తయింది. అయితే సర్వే నంబర్ 144 పరిధిలో తలెత్తిన భూ వివాదం రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అడ్డంకిగా మారింది. మోటమర్రి గ్రామానికి చెందిన అంగిరపు వెంకటేశ్వర్లు చేను వద్ద రహదారి నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో సమస్య మొదలైంది.తన భూమి నుండి రోడ్డు ఇవ్వనని ఆయన కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం స్టే ఉత్తర్వులు జారీ చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఒకప్పుడు ఆది డొంకరోడ్డే అని గేదేలు,బండ్లు, ట్రాక్టర్లు,రైతులు వెళ్ళేవారని, ఇప్పుడు తన భూమి అనడం సరైంది కాదని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల్లోని రహదారి హక్కులు, కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల పూర్తి వివరాలపై అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది. రోడ్డు పూర్తయినా మధ్యలో 80 మీటర్ల వివాదాస్పద స్థలంలో రాకపోకలు సాగకపోవడంతో రెండు గ్రామాల ప్రజలతో పాటు, నిత్యం పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా, శుక్రవారం వివాదాస్పద స్థలంలోని తన పొలంలో ఉన్న సుబాబుల్ పంటను వెంకటేశ్వర్లు తొలగిస్తుండగా సమాచారం అందుకున్న రెండు గ్రామాల రైతులు అక్కడికి చేరుకున్నారు. రహదారి సమస్యపై స్పష్టత వచ్చే వరకు ఆ మార్గం గుండా ఎలాంటి రాకపోకలు సాగించవద్దని వారు స్పష్టం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి రెవెన్యూ రికార్డులు, కోర్టు ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. మోటమర్రి -- గోవిందాపురం(ఎ) గ్రామాల మధ్య రాకపోకలకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి, రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్, గోవిందపురం (ఏ) ఉప సర్పంచ్ వడ్డే బో యిన ఉపేంద్ర, గోవిందపురం (ఎ) చెందిన కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, వడ్డేబోయిన సతీష్, ఇసరం వినోద్ మరియు ఇరు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 12 గంటలు కరెంట్ ఇస్తున్నామని నిరూపిస్తారా...!



**నేలకొండపల్లి, అక్టోబర్ 2** 12 గంటలు నిరంతరం విద్యుత్ను అందిస్తున్నామని చెప్పుకునే పాలకులు, అధికారులు...ఏ గ్రామంలో ఇస్తున్నారో...చూపించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి డిమాండ్ చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ...శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏఈ కి వినతి పత్రం ను . అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం విద్యుత్ ను కూడ అందించలేకపోతుందన్నారు. అప్రకటిత కోతల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం "వ్యక్తం చేశారు. 24 గంటలు అని చెప్పి... గంటల తరబడి కోత విధిస్తుండటంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వ వైఖరికి నిదర్శమని విమర్శించారు. 12 గంటలు ఏ గ్రామంలో ఇస్తున్నారో..మీరు చెప్పిన గ్రామం వెళ్లామన్నారు. రైతుల సమక్షంలో అధికారులు చెప్పాలన్నారు. రైతుల ముందే వాస్తవ పరిస్థితులు మాట్లాడుకుందామన్నారు. జిల్లా మంత్రులు విద్యుత్ సమస్య ను చక్కదిద్దాలని సూచించారు. 48 గంటలలో అప్రకటిత విద్యుత్ కోతలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించి రైతులకు నాణ్యమైన విద్యుత్ ను నిరంతరం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే బీజెపీ సత్తా చూపిస్తామని హెచ్చరించారు.రైతుల పంటలు ఎండిపోతుంతే బీజెపీ చూస్తు ఊరుకోదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ, అనంతు ఉపేందరౌడ్, చావా కిరణ్, సంతోష్రెడ్డి, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,మన్నె కృష్ణారావు, మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, మల్లేష్, పురాణం దివాకర్, కందరబోయిన వెంకటరమణ, సూరేపల్లి అనుసూయమ్మ, పిట్టల సూరిబాబు, కొండా హర్ష తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీకి పోలీస్ కమిషనర్ నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గాంధీ జయంతి సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస,శాంతి, నైతిక విలువల మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు,ఏసీపీ లు నర్సింహారావు, సాంబరాజు, ఆర్ ఐ కామరాజు,ఇన్స్పెక్టర్ సర్వయ్య, ఏవో కళావతి,పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాధ్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

## క్షణిక ఆవేశానికి పోయి జీవితాలు పాడు చేసుకోవద్దు జడ్జి శ్రీనివాసరావు




**సత్తుపల్లి అక్టోబర్02(ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు ఏ పని చేసినా, క్షణిక ఆవేశానికి పోయి జీవితాలు పాడు చేసుకోవద్దని 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా, ఖైదీల దినోత్సవం సందర్భంగా సబ్ జైల్లో ఆయన జయంతి వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణిక ఆవేశానికి పోయి జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దు అని, వెనక కుటుంబం ఆధారపడి ఉంటుందని, జైలులో ఉన్నప్పుడు వ్యాయామం, నడవడం, ప్రార్థన చేసుకోవడం మంచి కార్యక్రమాలు చేసుకోవాలని, గాంధీజీ పద్ధతులు అహింసవాదం, ఎదుటి వాళ్ళని ఇబ్బంది పెట్టక పోవటం, సత్ప్రవర్తన కలిగి ఉండాలని, జైలు నుంచి రిలీజ్ అయిన తరువాత సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జ్ బి.ఎన్.ఎస్ సుమభాల మాట్లాడుతూ తప్పు చేసే ముందు ఒక్కసారి కుటుంబాన్ని గుర్తు తెచ్చుకోవాలని, జైలు పాలు అయితే వెనక బాధ్యత గల కుటుంబం ఉంటుందని, సమాజంలో మంచిని గ్రహించి, మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేశారు. అనంతరం ఖైదీలకు వివిధ క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, సబ్ జైల్ సూపరిడెంట్ కుటుంబ రాజు, అడ్వకేట్ ఆడమ్స్, కోర్టు సిబ్బంది ఖైదీలు ఉన్నారు.

# జిల్లాలో 2 కోట్ల పని దినాలు కల్పించే లక్ష్యం



జాబ్ కార్డు తీసుకున్న ప్రతీ ఒక్కరూ పనికి రావాలి. మ్యాప్ లను పరిశీలించిన డీఆర్డీవో కొండపల్లి శ్రీరామ్,



**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి:** ఈ ఏడాది జిల్లా లో 2.6 కోట్ల పని దినాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. మండలం లోని కొత్తకొత్తూరు లో శుక్రవారం వీబీ జీ రాంజీ పథకం అవగాహన సదస్సు ను నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విలేజ్ మ్యాప్ మరియు వనరుల మ్యాప్ లను పరిశీలించారు. వివిధ అంశాల పై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలో ప్రతీ కుటుంబానికి 125.పని దినాలు, రోజుకు రూ.308 కూలీ వేతనాలు అందేలా కార్యచరణ ను--రూపొందించినట్లు తెలిపారు. కూలీలకు సరిపడ పనులు కల్పించేలా పనులు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 6 వేల కోట్ల విలువైన పనులు కల్పించే విధంగా కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటా ఇంకుడు గుంత, పోలానికి ఒక పంట కుంట, ఊరికో ఊట కుంట వంటి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు పునరుద్ధరణ, బోర్ల రీచార్జీ వంటి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఎల్నినో ప్రభావం కారణంగా జలసిరి కార్యక్రమం ను చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులలో వ్యవసాయాధికారుల సూచనలు మేరకు సాగు చేయాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు జాబు కార్డు కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో కార్డులు అందిస్తామన్నారు. జాబ్ కార్డు పొందిన ప్రతీ ఒక్కరూ పని కి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, ఈజీఎస్ ఏపీవో అమ్మజాన్, ఈసీ శేషగిరిరావు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి అక్టోబర్02(ప్రజా జ్యోతి)** ఇటీవల నూతనంగా ప్రారంభించిన వంద పడకల ఆసుపత్రి లో క్యాంటీన్ చనిపోయాం లేకపోవడంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్యాంటీన్ ఏర్పాటుచేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు భోజన సదుపాయం ఏర్పాటు చేసేందుకు క్యాంటీన్ ఉపయోగపడుతుందని అన్నారు. మంచి ఆహారం ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మొరిశెట్టి సాంబ, కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కొత్త రూపు సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,హాస్పటల్ సిబ్బంది ఉన్నారు.

## ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ ఎండీ . ఖాదర్ బాబా ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్ చైర్మన్ ఖమ్మం స్తంబాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ,కొండబాల కోటేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే, మాజీ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర వితనాభివృద్ధి సంస్థ, నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షులు ఖమ్మం సిటీ కాంగ్రెస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం,అహింస, శాంతి, సేవా భావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, విజ్ఞానం, పఠన సంస్కృతి మరియు నైతిక విలువలను పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను యువతకు చేరువ చేయడంతో పాటు, గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది,గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా గాంధీ జయంతి ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో నివాళులు



**కల్లూరు, అక్టోబర్ 02 : ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలో ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు పసుమర్తి సీతాచంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతా చంద్రరావు మాట్లాడుతూ గాంధీ చూపిన అహింస శాంతి మార్గాలు ప్రపంచానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనకు గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు అనుముల శ్రీనివాసరావు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పోలవరం నాయకులు పాల్గొన్నారు.

## కామంచికల్ కూలీల ఆటో ప్రమాద ఘటనపై మంత్రి పొంగులేటి విచారం...

**క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచనలు..**



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన కూలీలు రఘునాథపాలెం మండలంలోని పంగిడి సమీపంలో పత్తి తీసే పనులకు వెళ్లి ఆటోలో వస్తుండగా.. శుక్రవారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో లారీ ఢీకొన్న ప్రమాద ఘటన పట్ల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో దొంతు సరుపు భారతమ్మ(55) అనే మహిళ మృతి చెందగా, మరో మహిళ పరిస్థితి విషయమంగా ఉండడం, 12 మంది కూలీలు గాయాల పాలయ్యారనే విషయం తెలుసుకుని..దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత వైద్యాధికారులతో ఫోన్లో మాట్లాడి..మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. క్షతగాత్రులు అంత త్వరగా కోలుకోవాలని, వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.

## ఘనంగా చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని జన్మదిన వేడుకలు

**పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన సర్పంచ్**

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి**

**చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్**




**బోనకల్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ప్రత్యేకంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించడమే నిజమైన వేడుక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటేపల్లి అశ్విని – శేఖర్ లతో పాటు ఉప సర్పంచ్ పల్ల కొండలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మొగిలి శివశంకర్ పాల్గొన్నారు. నాయకులు, అధికారులు సర్పంచ్ అశ్వినికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె ఆయురారోగ్యాలతో మరెన్నో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు బోయినపల్లి పున్నయ్య, పిసిపిసి సభ్యురాలు అరుణ, ఎంపీడబ్ల్యూ వర్కర్లు దర్శ రాము, ఎస్కె అసాను సాహెబ్ తో పాటు గ్రామ ప్రముఖులు, యువకులు ఆది మల్ల ప్రవీణ్, మాగి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండలంలో ఘనంగా మాత్మ గాంధీ జయంతి వేడుకలు



**కామేపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 2** కామేపల్లి మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో ప్రభుత్వ ప్రైవేటు గ్రామపంచాయతీ కార్యాలయాలలో విద్యాసంస్థలలో శుక్రవారం ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయంలో మరియు విద్యా సంస్థల ప్రాంగణంలో గాంధీజీ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గాంధీజీ జీవిత విశేషాలు స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను అధికారులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు సత్యం అహింస శాంతి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆచరించాలని వారు సూచించారు

## 15వ బెటాలియన్‌లో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



**సత్తుపల్లి అక్టోబర్02(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం పంచాయతీలో గల15వ పోలీసు బెటాలియన్ మహాత్మా గాంధీజీ జయంతి వేడుక ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ ఎన్.పెద్దబాబు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతవానికి స్వాతంత్రం సాధించిపెట్టిన వారిలో గాంధీజీ ప్రముకుడని ఆయనను దేశ ప్రజలు జాతిపిత అని, మహాత్ముడని గౌరవిస్తారని పేర్కొన్నారు. గాంధీజీ సత్యము, అహింసా అనేవి ఆయన నమ్మిన సిద్ధాంతాలని, సహాయనిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలని వివరించారు. ప్రతిఒక్కరు మహాత్మా గాంధీజీ మార్గములో నడవాలని పిలుపు నిచ్చారు.అటువంటి మహనీయుని ఆశయ సదనకై మనమం దరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపదలాధిపతి ఎ. అంజయ్య, సహాయ దళాధిపతి బి. వినాయక రావు ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ పాల్గొని నివాళులు అర్పించినారు.

## ఉపాధి హామీ కొనసాగించాలి

**కల్లూరులో కార్మిక సంఘాల ఆందోళన**



**కల్లూరు, అక్టోబర్ 02 : ప్రజా జ్యోతి** మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లోనూ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఐద్వా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కల్లూరు మండలం వాచ్య నాయక్ తండాలో ఆందోళన నిర్వహించి అనంతరం కల్లూరు లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణార్జున రావు మాట్లాడుతూ కరువు వ్యవసాయ పనుల కొరతతో గ్రామీణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. కరువు ప్రభావిత ప్రాంతాలకు రూ.2 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఉపాధి హామీ కింద ఏడాదికి 200 పని దినాలు రోజుకు రూ.600 వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో ఉపాధి హామీని రద్దు చేయకుండా కొనసాగించాలని పట్టణ ప్రాంతాల్లోనూ పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. పని ప్రదేశాల్లో తాగునీరు నీడ ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు కల్పించాలని సాంకేతిక సమస్యల పేరుతో కార్మికులకు పని వేతనాలు నిలిపివేయరాదన్నారు. పాత ఎంఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని పునరుద్ధరించి ఉపాధి హామీని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, సీఐ టీయూ నాయకుడు గంపల శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకుడు సముద్రాల పుల్లారావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు దోసపాటి కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు





**విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పించాలి: ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,**

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి అక్టోబర్ 2 :** తిరుమలాయపాలెం గ్రామ పరిధిలోని సంక్షేమ వసతి గృహాలను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, గ్రామ సర్పంచ్ ధారావత్ సుజాత నరసింహారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ బాలికల వసతి గృహం, గిరిజన గురుకుల బాలుర వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, వసతి, భోజన సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని వసతి గృహాల సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత, వసతి సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో సూచించారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. తనిఖీల సందర్భంగా వసతి గృహాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై సిబ్బందితో అధికారులు వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీల్లో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు, కాంగ్రెస్ మండల నాయకులు ధారావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా రాజుపేటలో కీలక నిర్ణయం

**నేటి యువతే రేపటి భారత పౌరులు**

**బెల్ట్ షాపుల మూసివేతకు గ్రామసభ తీర్మానం**



**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం, రాజుపేటగాంధీ జయంతిని పురస్కరించుకుని రాజుపేట గ్రామంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోత్ మహేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామ ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా గ్రామంలో బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామసభలో తీర్మానం చేయడం జరిగింది. ముఖ్యంగా యువత మద్యానికి దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు మరియు అభివృద్ధి వైపు అడుగులు వేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**నేటి యువతే రేపటి భారత పౌరులు**

అనే నినాదంతో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామ పెద్దలు, ప్రజలు మరియు సంబంధిత వర్గాల సహాయ సహకారాలతో ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని గ్రామసభ నిర్ణయించింది.మద్యపాన నియంత్రణతో కుటుంబాల్లో ఆనందం, గ్రామంలో ప్రశాంతత, యువతలో మంచి ఆలోచనలు పెంపొందుతాయని గ్రామసభలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం రహదారులు, భవనాలు మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజం, బాధ్యతాయుతమైన యువత కూడా అవసరమని పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన రాజుపేట నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ బానోత్ మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సభ్యులు రాములు, జానిమియా, మహేష్,లక్ష్మి, దేశిరం, అశ్వనీ గ్రామ పెద్దలు, శ్రీను, కోట రాంకీ, విరభద్రం,చారి,నర్సిరెడ్డి, వెంకన్న, వెంకటరామయ్య, నరసయ్య. ప్రజలు, యువత, గ్రామపంచాయతీ పాలకవర్గ పంచాయతి సెక్రెటరీ ముత్తారవు, ఫీల్డ్ అసిటెంట్ రమేష్, ఏఎన్ఎం హేమలత.సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కూసుమంచిలోని మినీ గాంధీ భవన్‌లో వేడుకలను నిరాడంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ హాఫీజుద్దీన్ మాట్లాడుతూ శాంతి, అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన గొప్ప యుగపురుషుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల నరసింహారావు, పార్టీ గ్రామ కార్యదర్శి బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండా విజయ్ పాల్ రెడ్డి, గుండా భూపాల్ రెడ్డి, బెల్లంకొండ సాయికిరణ్, బుస్సా మాధవరెడ్డి, గుండా గణేష్ రెడ్డి, ఫణీందర్ రెడ్డి, హల్లావత్ సైదా తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మహాత్ముని ఆశయ సాధనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**తోటకూరి రాంబాబు.**



**కారేపల్లి, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి :** మహాత్మా గాంధీ సిద్ధాంత ఆశయ సాధనలే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యం అని తోటకూరి రాంబాబు అన్నారు. సింగరేణి మండలకేంద్రం లో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నివాళ్ళు అర్పించారు, అనంతరం సింగరేణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలు అమలు చేయటమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, గ్రామాలలో ప్రజా అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఆనాడు గాంధీ మహాత్ముడు చెపితే ఆయన ఆశయాలు సాధించడం కొరకు నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ,టౌన్ కాంగ్రెస్ నాయకులు పొలాగని శ్రీనివాస్, షాది ఖానా అధ్యక్షులు ఎండి యాకూబలి, మైనారిటీ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తాజుద్దీన్, ఎండి హనీఫ్,ఆత్మ డైరెక్టర్ రాజకుమార్,అదేర్ల రాములు,షఫీ, నాగులు,సక్కు, సర్దార్, కిషోర్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ. శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. అతిథులుగా ఏ.ఆర్. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కుమార్ స్వామి, జూనియర్ కాలేజ్ ప్రతినిధి నాగేశ్వరరావు విచ్చేయగా,జైలర్ ఎ. సక్రు నాయక్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ?ఈ సందర్భంగా ఎ.శ్రీధర్ మాట్లాడుతూ గాంధీజీ బోధించిన అహింసా సిద్ధాంతాల గొప్పతనాన్ని వివరించారు. ఏడాది కాలంలో జైలు శాఖ చేపట్టిన వివిధ సంక్షేమ, ప్రగతి కార్యక్రమాలను ఆయన వెల్లడించారు. ముద్దాయిలకు వృత్తి విద్యలు నేర్పించడం, నిరక్షరాస్యతను నిర్మూలించేలా విద్యాదాన కార్యక్రమాలు నిర్వహించడం, పెట్రోల్ బంకుల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం, మహా పరివర్తన్ ద్వారా రుణాల సదుపాయం అందించడం, అలాగే జిల్లా వైద్య అధికారుల సహకారంతో ఖైదీలకు సకాలంలో సరైన వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. అతిథి వి.సోమిరెడ్డి మాట్లాడుతూ ఖైదీలు నేర ప్రవృత్తిని వదిలిపెట్టి సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా వంటి అక్రమ చర్యలకు యువత దూరంగా ఉండాలని, కుటుంబాలను కాపాడుకుంటూ సమాజ శ్రేయస్సుకు దోహదపడాలని డిసిపి కుమార్ స్వామి సూచించారు. చదువుకోవాలనుకునే ముద్దాయిలకు తగిన విద్యా సహాయం తప్పక అందిస్తామని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు.?అనంతరం, జైలులో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులకు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, జైలు సిబ్బందికి జైలర్ ఎ. సక్రు నాయక్ ధన్యవాదాలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.సిద్ధార్థ్,జైలర్లు, డిప్యూటీ జైలర్లు ఎ.సక్రు,ఎ.సుభాష్, కె.హనుమంతరావు,ఎం.వెంకటేశ్వర్లు,జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ ఎన్నిక.

**అధ్యక్ష కార్యదర్శులు గా బానోతు బస్సీలాల్ నాయక్ అజ్మీర శోభన్ నాయక్.**

**గౌరవ అధ్యక్షులుగా భూక్యా రంజిత్ కుమార్.**



**కారేపల్లి, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి :** తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) సింగరేణి మండల మహాసభ కారేపల్లి భాగం రామ నర్సయ్య భవన్ లో శుక్రవారం అజ్మీర శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో 15 మందితో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా గాదేపాడు సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్ నాయక్, అధ్యక్షులుగా ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బస్సీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్ ఎన్నికయ్యారు. సలహాదారు లుగాలరామచంద్ర నాయక్, భూక్యా తోప్య నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా రాంబాబు, ధరావత్ వినోద్ కుమార్, వాంకుడోత్ దళ్ సింగ్ నాయక్, సహాయ కార్యదర్శులుగా కేలోత్ రవి నాయక్, మాళోత్ బాలు నాయక్, భూక్యా రమేష్, ధరావత్ రవికుమార్, కమిటీ సభ్యులుగా బానోత్ శ్రీను, బాలు తదితరులను ఎన్నుకున్నట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. గిరిజనతండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి, సొంత గ్రామపంచాయతీ భవనాలను నిర్మించాలని, కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని, మాణిక్యారం లేదా చీమలపాడు ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) ఏర్పాటు, పోడు రైతులకు ఐటీడీఏ ద్వారా విద్యుత్ సౌకర్యం, బోర్లు మంజూరు, నిరుద్యోగ గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, కారేపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసి, ఇందుకోసం ప్రభుత్వం ఒక ఎకరం భూమి కేటాయించాలని తీర్మానించినట్లు తెలిపారు. గిరిజనులకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పథకాలు అందటానికి ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులను పర్మినెంట్, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ వంటి గిరిజన సమస్యలపై మహాసభ చర్చించి తీర్మానాలను ఆమోదించిందని తెలిపారు. మహాసభ ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.

## చిన్న కోరుకొండి లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కల్లూరు, అక్టోబర్ 02 :** ప్రజా జ్యోతి కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బూదాటి గీత నారపరెడ్డి, ఉప సర్పంచ్ రెడ్డి సుబ్బారావు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ పోషించిన పాత్రను గుర్తు చేశారు. గాంధీజీ ఆచరించిన అహింస మార్గం ప్రపంచానికి ఆదర్శమని పేర్కొన్నారు. కులమత భాష భేదాలను పక్కనపెట్టి స్వేచ్ఛ స్వాతంత్రం కోసం కోట్లాదిమంది ప్రజలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. భారతీయులకు మహాత్ముడుగా జాతిపితగా స్ఫూర్తిదాతగా నిలిచారని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిత్యం సేవలందిస్తున్న అనంతమ్మ ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పుల్ల దాస్ రిటైర్డ్ ఏఎస్ఐ కుమ్మరి రామారావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు శీనన్న ఆత్మీయ భరోసా..

**పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10,000/ వేల రూపాయల ఆర్థిక సాయం..**

**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 2ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల చనిపోయిన కుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న శీనన్న ఆత్మీయ భరోసా 10 వేల రూపాయల ఆర్థికసాయం శుక్రవారం మృతుల కుటుంబాలకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అందించారు. జీళ్ళచెరువు, నేలపట్ల, కోక్యాతండ, లోక్యాతండ, గట్టుసింగారం, మల్లేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, రాజుపేట, రాజుపేట బజార్, మంగళ్ తండా, నాయకన్ గూడెం, పాలేరు, జుజ్జులరావుపేట, గురువాయిగూడెం, నరసింహులగూడెం, సంధ్య తండా, పోచారం, ముత్యాలగూడెం, చేగొమ్మ, ధర్మతండా, కూసుమంచి గ్రామాలలో 43 పేద కుటుంబాలకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10,000/- వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, చాట్ల పరశురాం, ఇంటూరి పుల్లయ్య,బారి వీరభద్రం , బాణోత్ సత్యం సర్పంచ్లు వడిత్య వెంకటేష్ నాయక్, బాదావత్ నరేష్, యువజన విభాగం శేఖర్ రెడ్డి, జర్పుల రవి, వడిత్య సురేష్ నాయక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యుత్ కార్యాలయంలోజాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ఇనుగుర్తి శ్రీనివాసాచారి,సూపరింటెండెంట్ ఇంజనీర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల అలంకృత చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ, బ్రిటిష్ పై అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చారని పొగిడారు. గాంధీజీ చూపించిన బాటలో అందరం పయనించి దేశాన్ని మహోన్నత స్థానంలోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, డివిజన్ ఇంజనీర్ కిరణ్, అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఖాదర్ బాబా,ప్రసాద్ తదితర సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు హర్కార శ్రీరామారావు, జయంత్ పటేల్,కమర్థపు గోపాలరావు, పిట్టల వెంకట నరసయ్య ,కమర్థపు కిరణ్ కుమార్, కొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ లో ఘనంగా గాంధీ జయంతి

**మొక్కలు నాటిన డిస్ట్రిబ్యూటర్ దోసపాటి కళ్యాణి**



**మధిర ప్రజా జ్యోతి** మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక మధిర హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ప్రాంగణంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి సంస్థ ప్రాంగణంలో ఏజెన్సీ ప్రతినిధులు, సిబ్బంది కలిసి పలు రకాల నీడనిచ్చే, పర్యావరణహిత మొక్కలను నాటారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా జాతిపిత మహాత్మా గాంధీచిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఏజెన్సీనిర్వాహకులు దోసపాటి కళ్యాణి మాట్లాడుతూ గాంధీజీ కన్న స్వచ్ఛ భారత్ కల నెరవేరాలంటే పరిశుభ్రతతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత. వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కమొక్కనైనా నాటి,దాన్నిసంరక్షించాలి"అనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వా కదాని వాసు హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, డెలివరీ సిబ్బంది, ఇతర ఉద్యోగులు మరియు వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటేకార్యక్రమంలోఉత్సాహంగాపాలుపంచుకున్నారు.

# ముష్టికుంట్లలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన నాయకులు**

**తెలంగాణ అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యం**

**బిఆర్ఎస్ నాయకులు అమరేష్ వంశీ, అక్కినపల్లి వినోద్**



**బోనకల్, అక్టోబర్ 2(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి కుటుంబాలు చేరారు. అమిరేసి వంశీ ,అక్కినపల్లి వినోద్, వారి కుటుంబ సభ్యులు కు స్థానిక నాయకులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... తెలంగాణ సాధకుడు, తెలంగాణ జాతిపిత తెలంగాణ అభివృద్ధి ప్రదాత , తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు చేసిన అభివృద్ధిని చూసి, పేదలకు, రైతులకు అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పాలన సాగించినందుకు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు బిఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల సమన్వాయకర్త బంధం నాగేశ్వరరావు ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దోప్ప కృష్ణ , మండల నాయకులు షేక్ హుస్సేన్ , 5వ వార్డ్ నెంబర్ షేక్ ఇబ్రహీం , సీనియర్ నాయకులు చల్లి ప్రసాద్ , నజీర్ , బాలు శ్రీను , ఎస్.కె జానీ ,దోప్ప ప్రసాద్ , కొట్టే నరేష్, కొట్టే సునీల్ , బంధం రంగా , బొద్దుపల్లి కొండ, బొద్దుపల్లి సాయి, ఎస్ కే కాసిం , ధారగానీ ఆదినారాయణ , పండగ గోపాలరావు , జాన్ పాషా జావిద్ , నాగులమీరా, ఆరిఫ్ వల్లపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం నాటి నుండి నేటి వరకు చేసే యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మామిడి సోమయ్య గారి యూనియన్ ప్రత్యేక పోరుబాట**

**జర్నలిస్టుల హక్కుల కోసం గల్లి నుండి ఢిల్లీ జంతర్‌మంతర్ వరకు ఉద్యమం**

**ఏడు సార్లు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు,కేబుల్ టీవీ అక్రిడిటేషన్ కార్డుల కోసం టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843, ఐ అండ్ పి ఆర్ ముట్టడి**

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పలు రాజకీయ నాయకులను,వివిధ శాఖల అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్**

**ఖమ్మం జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జర్నలిస్టుల సమస్యలను తమ సమస్యలుగా భావించి, పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్టు సంఘంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ముందుకు సాగుతోంది. రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రం నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు కొనసాగుతున్నాయి. మామిడి సోమయ్య ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పై ఏడు సార్లు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, కేబుల్ టీవీ అక్రిడిటేషన్ కార్డుల కోసం టిడబ్ల్యూజేఎఫ్, ఐ అండ్ పి ఆర్ ముట్టడి చేసిన యూనియన్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పలు రాజకీయ నాయకులను,వివిధ శాఖల అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్ పోరాటాలు, ధర్నాలు నిర్వహించడం ఫెడరేషన్ ఉద్యమ చరిత్రకు నిదర్శనంగా నిలిచింది. సమస్య పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,అవసరమైన సందర్భాల్లో ఢిల్లీ జంతర్‌మంతర్ వరకు వెళ్లి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇవి కేవలం కార్యక్రమాల కోసం నిర్వహించిన ధర్నాలు కాదని, జర్నలిస్టుల హక్కుల కోసం సాగించిన పోరాటాలని ఫెడరేషన్ స్పష్టం చేస్తోంది. అదేవిధంగా జర్నలిస్టుల బస్ పాస్ విషయంలో 1/3 నుంచి 50 శాతానికి మార్పు జరిగిన సమయంలోనూ సమస్యను గుర్తించి,రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించి, జర్నలిస్టులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. జర్నలిస్టు సమస్య అంటే మా సొంత ఇంటి సమస్యే టిడబ్ల్యూజే జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన దాన్ని పక్కన పెట్టకుండా, ముందుండి పరిష్కారం కోసం కృషి చేస్తున్న నాయకత్వం గల వ్యక్తి
మా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అంటూ,ఖమ్మం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యను వ్యక్తిగత సమస్యగా భావించి, అవసరమైన సందర్భంలో అధికారులను కలిసి, ఉద్యమ బాట పట్టి,సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగించడమే ఫెడరేషన్ విధానమని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం మాటల్లో కాదు, చేతల్లో చూపాలి. సమస్య వచ్చినప్పుడు స్పందించడం మాత్రమే కాకుండా, సమస్య పరిష్కారమయ్యే వరకు నిరంతరం పోరాడటమే నిజమైన జర్నలిస్టు సంఘం బాధ్యత అని ఈ దిశగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తన పోరాటాన్ని కొనసాగిస్తోందని నాయకులు స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులు సాధించే వరకు రాజీ లేదు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదు అనే నినాదంతో ఫెడరేషన్ ముందుకు సాగుతోంది అంటూ,ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి
ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని డిమాండ్

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి అక్టోబర్ 2 :** విధి నిర్వహణలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంతో పాటు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఐజేయూ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గాంధీ విగ్రహానికి సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు తగిన సంక్షేమ పథకాలు అందాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకాశం కల్పించాలని కోరారు. సొంత నివాసం లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. విధి నిర్వహణలో జర్నలిస్టులకు ఎదురయ్యే ఇబ్బందులు,




భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తిరుమలాయపాలెం మండల జర్నలిస్టులు మేకల నాగరాజు, కూరపాటి వెంకయ్య, గుజ్జ రామకృష్ణ, గోవింద సురేష్, గాదారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలే నేటి తరానికి మార్గదర్శకం

యంపిడిఓ శారదా దేవి

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పెగళ్లపాడు గ్రామంలో స్థానిక సర్పంచ్ కాకర్లమూడి అనిల్ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శారదా దేవి హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె సూచించారు. అనంతరం సర్పంచ్ అనిల్ మాట్లాడుతూ గాంధీజీ నీ నేటి యువత మార్గదర్శకంగా తీసుకొని ఆయన మార్గంలో ఆయన బోధించిన సిద్ధాంతంలో నడవాలని దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలేనని గ్రామం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని అనిల్ పేర్కొన్నారు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



గూడూరు నాగలక్ష్మి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాజీ సర్పంచ్ సగ్గుర్తి వెంకటనారాయణ (క్రైఫ్) సెక్రెటరీ చావా తులసి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యం.

**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :** గ్రామ పంచాయతీ లో అభివృద్ధి పనులు చేపట్టాలని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ అశోక రాణి సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సభ ను నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించాల్సిన అభివృద్ధి పనుల పై చర్చ చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు... గ్రామంలో ప్రజలు ఎదుర్కుంటున్న అత్యవసర పనులను శర వేగంగా చేపట్టి.. పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమైనప్పటికి పనులు ఆపకుండా పూర్తి చేసేందుకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సైడ్ డ్రైయిన్స్ క్లీనింగ్, దోమల నివారణ కు పాగింగ్, వన నర్సరీ



ఏర్పాటు, తాగునీటి సరఫరా కు ఇబ్బంది లేకుండా పనులు చేపడతామని అన్నారు. అంగన్వాడి టీచర్ పద్మ వినతి పత్రంను సర్పంచ్ అందించారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోబ్రియా నాయక్, మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలి,

**సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్**



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి ఓటర్ల జాబితా సవరణ పేరుతో బిజెపికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ప్రధాని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని కాచవరం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐ ఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించి ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై వస్తున్న ఆరోపణల పైన స్వతంత్ర విచారణ చేపట్టాలని,ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్లను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, నర్సింహాపురం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గామాసు జోగయ్య,వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌరాజు రాములు,శాఖ కార్యదర్శి కుడేల్లి నాగేశ్వరావు,షేక్ మదా ర్ సాహెబ్, హస్సన్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడ న గాంధీ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :** జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు శుక్రవారం వాడ, వాడన ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్, స్వచ్ఛంధ సంస్థల కార్యాలయాలలో గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బోయిన వేణు, ఇరగదిండ్ల నాగరాజు, బోయిన నరసింహారావు, రాజబాబు, వీరబాబు, హుస్సేన్, కమలాకర్, బ్రహ్మం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి.

ఏఎంసీ చైర్మన్ సీతారాములు



**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :** మండలంలో శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా నిర్వహించే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, నాయకులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 9.40 గంటలకు కట్టుకచారం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని, అనంతరం పాలేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10.15 గంటలకు అప్పలనరసింహపురం గ్రామంలో పరామర్శ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీతారాములు పిలుపునిచ్చారు.

## ప్రతిభకు చేయూత.. క్రికెట్‌లో రాణించే అవకాశం



**కల్లూరు, అక్టోబర్ 0 2 : ప్రజా జ్యోతి** క్రికెట్ పై ఆసక్తితో చిన్న వయసులోనే ప్రతిభను చాటుకుంటున్న కల్లూరు కు చెందిన వాసవి లోకేష్ కు ప్రోత్సాహం ఆర్థిక సహాయం అవసరం అవుతుంది ఏడో తరగతి వరకు బాలాజీ స్కూల్లో 8వ తరగతి కల్లూరులో విద్యాభ్యాసం చేసిన లోకేష్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతూ కందుకూరి క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందుతున్నాడు. చదువుతోపాటు క్రికెట్ లో రాణించాలని లక్ష్యంతో కృషి చేస్తున్న లోకేష్ కు శిక్షణ, క్రికెట్ కిట్ తదితర ఖర్చులు కుటుంబ భారంగా మారుతున్నాయి. దాతల సేవాభావం ఉన్న వ్యక్తులు ఆర్థికంగా చేయూతనిస్తే అతని ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. లోకేష్ కు సహాయం చేయదలచిన దాతలు 9030027911 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు. లోకేష్ ప్రతిభకు దాతలు సేవాభావం ఉన్నవారు అండగా నిలవాలని మాగిశెట్టి రవి, మాదిశెట్టి కళ్యాణ్, పసుపులేటి సురేష్ బాబు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కావేరి రాధాకృష్ణమూర్తి తదితరులు.

## గాంధీజీ కి ఘనంగా నివాళులర్పించిన
# మధిర మండల ఆర్యవైశ్య సంఘం

**మధిర ప్రజా జ్యోతి** గాంధీ జయంతిని పురస్కరించుకొని మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గాంధీజీ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో నిర్వహించిన పాత్ర, హరిజనోద్ధరణ కార్యక్రమాలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన సందర్భాలు తదితర అంశాలు పునశ్చరణ చేసుకొని ఆయన సేవలు వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాళ్ళా శ్రీనివాసరావు, కోశాధికారి కుంచం మల్లేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్రావు, కోశాధికారి చెదె రామకోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు,



మాజీ దేవాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్రావు, రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, గొండేల ముత్తయ్య, మాధవరపు రమేష్ బాబు, నంబూరు మురళీకృష్ణ, చారుగుండ్ల విజయకుమార్, పల్లపోతు నరసింహారావు, కొత్తమాసు వెంకటేశ్వరరావు, వజినేపల్లి నరసింహారావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## వేంసూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**వేంసూరు సెప్టెంబర్ 2 ప్రజాజ్యోతి** వేంసూరు గ్రామ పంచాయతీలో జాతి పిత మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ పవిత్రమైన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ శ్రీ ఎం.డి. ఫక్రుద్దీన్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీడీఓ) శ్రీమతి కావ్య విచ్చేసి, కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎంపీడీఓ శ్రీమతి కావ్య గ్రామ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలకమైన కార్యక్రమాలపై విశ్లేషణాత్మక చర్చను ప్రారంభించారు. అనంతరం, గ్రామ సభను ఏర్పాటు చేసి, గ్రామాభ్యున్నతికి తోడ్పడే వివిధ అంశాలపై సమగ్రమైన చర్చలు జరిపారు. ఈ గ్రామ సభలో గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై, ముఖ్యంగా, పారిశుధ్య నిర్వహణ, మరియు ప్రభుత్వ పథకాల సక్రమ అమలుపై విస్తృతంగా చర్చించారు. గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలందరి సంపూర్ణ సహకారం ఎంతైనా అవసరమని ఎంపీడీఓ కావ్య గట్టిగా నొక్కి చెప్పారు. అంతేకాకుండా, గ్రామ ప్రజలు కూడా తమ సమస్యలను, విలువైన



సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి క్రియాశీలకంగా కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈడ కొండల్ , గ్రామ సెక్రటరీ కిషోర్ బాబు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెల్లి నరసింహస్వామి వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు పాత్రను పోషించారు.

## లింగపాలెం గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభ

**వేంసూరు సెప్టెంబర్ 2 ప్రజాజ్యోతి** లింగపాలెం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని, గౌరవ సర్పంచ్ యర్రా రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక గ్రామసభ కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన కొత్త పనులను ప్రతిపాదించి, ఆమోదించి, తీర్మానించడం జరిగింది. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ఇప్పటికే చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తూ, గ్రామ భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన పలు అంశాలపై చర్చించడం జరిగింది. గ్రామసభ అనంతరం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, గాంధీజీ ఆశయాలు, గ్రామ స్వచ్ఛత, ప్రజల భాగస్వామ్యం మరియు సమగ్ర గ్రామాభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్,



మేట్లు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకేపీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామసభ అనేది కేవలం సమావేశం కాదు గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ కలిసి తీసుకునే నిర్ణయ వేదిక. ప్రజల భాగస్వామ్యంతో లింగపాలెం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మనందరి లక్ష్యం. ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ విలువైన సమయాన్ని కేటాయించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు

# అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన మహాకవి గుర్రం జాషువా

**గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఒక వ్యాసం**



తెలుగు సాహిత్యంలో సామాజిక అసమానతలపై తిరుగుబాటు స్వరాన్ని వినిపించిన మహాకవి గుర్రం జాషువా. కుల వివక్ష, అంటరానితనం, పేదరికం, సామాజిక అసమానతలు, మత మూఢనమ్మకాలపై తన కలాన్ని ఆయుధంగా మలిచిన అభ్యుదయ కవి ఆయన. అణగారిన మనిషి ఆత్మగౌరవం కోసం, సమానత్వం కోసం, మానవత్వం కోసం జాషువా చేసిన సాహిత్య పోరాటం తెలుగు సమాజ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది.

**కుల వివక్షను అనుభవించిన కవి**

1895 సెప్టెంబర్ 28న జన్మించిన జాషువా తన జీవితంలోనే కుల వివక్షను అనుభవించారు. సమాజంలోని కుల వ్యవస్థ మనిషిని మనిషిగా చూడకుండా చేసే దుస్థితిని ఆయన ప్రత్యక్షంగా చూశారు. అందుకే ఆయన కవిత్వంలో కేవలం ఊహాజనితమైన బాధ కాదు---జీవిత అనుభవం నుంచి వచ్చిన ఆవేదన, ఆవేశం, ప్రశ్నించే తత్వం కనిపిస్తాయి. కులం పేరుతో మనుషులను విభజించే వ్యవస్థను జాషువా ప్రశ్నించారు. దేవుడి ముందు అందరూ సమానమేనని చెప్పే సమాజం, మనుషుల మధ్య మాత్రం ఎందుకు అంటరానితనాన్ని పాటిస్తుందని నిలదీశారు.

**'గబ్బిలం' -- ఒక సామాజిక ప్రశ్న**

జాషువా రచించిన 'గబ్బిలం' తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప కావ్యం. కాళిదాసు 'మేఘసందేశం'లో మేఘాన్ని సందేశహరుడిగా ఉపయోగిస్తే, జాషువా 'గబ్బిలం'ను ప్రతీకగా తీసుకుని అంటరానితనంతో బాధపడుతున్న ఒక మనిషి వేదనను వ్యక్తం చేశారు. దేవాలయంలోకి వెళ్లడానికి అర్హత లేని మనిషి, దేవాలయంలో స్వేచ్ఛగా తిరిగే గబ్బిలాన్ని చూసి తన సందేశాన్ని శివుడికి పంపించడం---ఈ ప్రతీక ద్వారా జాషువా కులవ్యవస్థలోని వైరుధ్యాన్ని అత్యంత శక్తివంతంగా ఎత్తిచూపారు.

'గబ్బిలం'లో ప్రశ్నించబడింది కేవలం ఒక వ్యక్తి దుఃఖం కాదు.

"మనిషిని మనిషిగా గౌరవించని సమాజం నిజంగా నాగరిక సమాజమేనా?" అనే ప్రశ్న.

**కవిత్వం ద్వారా సామాజిక మార్పు**

జాషువా కవిత్వంలో ప్రేమ, ప్రకృతి, దేశభక్తి వంటి భావాలతో పాటు సామాజిక న్యాయం, సమానత్వం, మానవ గౌరవం ప్రధానంగా కనిపిస్తాయి. ఆయన దృష్టిలో కవి కేవలం అందమైన పదాలను రాసేవాడు కాదు. సమాజంలోని అన్యాయాన్ని గుర్తించి ప్రశ్నించేవాడు. బాధితుల తరపున మాట్లాడేవాడు. అందుకే జాషువా సాహిత్యం పుస్తకాలలో మాత్రమే ఉండిపోయిన సాహిత్యం కాదు; సమాజాన్ని ఆలోచింపజేసే సాహిత్యం.

**మానవత్వమే అసలైన మతం**

జాషువా రచనలలో మానవత్వం అత్యున్నత విలువగా కనిపిస్తుంది. కులం, మతం, ఆర్థిక స్థితి ఆధారంగా మనుషుల విలువను నిర్ణయించడాన్ని ఆయన వ్యతిరేకించారు. మనిషి పుట్టుకతో గొప్పవాడు కాదు---తన ఆలోచనలు, తన పనులు, తన మానవత్వం వల్ల గొప్పవాడు అనే భావన ఆయన సాహిత్యంలో బలంగా ప్రతిధ్వనిస్తుంది. అందుకే జాషువాను ఒక కవి మాత్రమే కాకుండా సామాజిక చైతన్యవేత్తగా కూడా గుర్తించాలి.

**నేటి సమాజానికి జాషువా ఎందుకు అవసరం?**

సాంకేతికంగా సమాజం ఎంతో ముందుకు వెళ్లినా, కుల వివక్ష, సామాజిక అసమానతలు, ఆర్థిక అంతరాలు, మత విద్వేషాలు పూర్తిగా తొలగిపోలేదు. మనిషి మనిషిని కులం, మతం, ప్రాంతం, భాష ఆధారంగా చూసే పరిస్థితులు ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాంటి సమయంలో జాషువా సాహిత్యం మనకు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది:

మనిషిని విభజించే గోడల కంటే
మనిషిని కలిపే మానవత్వం గొప్పది.

జాషువా జయంతి సందర్భంగా ఆయనను కేవలం స్మరించుకోవడం సరిపోదు. ఆయన రచనలను చదవాలి. ఆయన ప్రశ్నలను మన సమాజానికి అన్వయించుకోవాలి. కుల వివక్షకు వ్యతిరేకంగా, అసమానతలకు వ్యతిరేకంగా, మానవ గౌరవం కోసం నిలబడాలి.

**జాషువా స్ఫూర్తి -- సమానత్వ సమాజం వైపు**

గుర్రం జాషువా కలం అణగారిన మనిషికి ధైర్యాన్ని ఇచ్చింది. అవమానానికి గురైన మనిషికి ఆత్మగౌరవాన్ని నేర్పింది. కుల వివక్షను ప్రశ్నించే చైతన్యాన్ని కలిగించింది.

ఆయన జయంతి సందర్భంగా మనం తీసుకోవాల్సిన సంకల్పం ఒక్కటే---

కులం కాదు మనిషి ముఖ్యం.
మతం కాదు మానవత్వం ముఖ్యం.
అధికారం కాదు సమానత్వం ముఖ్యం.
విభజన కాదు సోదరభావం ముఖ్యం.

అణగారిన మనిషి కన్నీటిని అక్షరంగా మార్చి, ఆ అక్షరాలను సామాజిక చైతన్యంగా మలిచిన మహాకవి గుర్రం జాషువాకు ఘన నివాళి.

జాషువా కలం ఆగిపోయినా...
ఆయన ప్రశ్నలు ఇంకా సమాజాన్ని వెంటాడుతూనే ఉన్నాయి!

యూ టీ ఎఫ్ లక్ష్మి రాజా

## వెంకటాపురంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు మొదటిగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలను గుర్తు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవలో గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఉప సర్పంచ్ గౌరాజు మల్లేశ్వరి, రాజుపాలెం సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, ఎర్రుపాలెం మండల కెమిస్ట్స్ ఉ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి సుధాకర్ రెడ్డి, మెంబర్ శీలం అప్పి రెడ్డి వెంకటాపురం గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీ లక్ష్మీ , రాజుపాలెం సొసైటీ సీఈఓ మోహన్ రావు గ్రామ పెద్దలు వేముల వెంకటేశ్వరరావు కుంపటి శ్రీనివాసరావు, గౌరాజు రమేష్, అంగన్వాడీ టీచర్ భారతి, ఆశ వర్కర్స్ సునీత,కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**మధిరలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం**



**మధిర ప్రజా జ్యోతి** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మధిరలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మధిర ఎస్సీ కాలనీలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్యం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాగి బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీ రామోజీ యోగేష్, సీనియర్ జర్నలిస్టులు పార్శపు అరుణ్ రావిరాల శశి కుమార్, నాళ్ల శ్రీనివాసరావు, సుంకర సీతారాం, దుబాసి రాజేష్ , వేములకొండ రాము, వేముల నవీన్, రావూరి కృష్ణ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్ రావు, తలారి రమేష్, మిరియాల నరేష్, లిక్కిరవి, పబ్బతి జగదీష్ కోనా నరసింహారావు, చారు గుండ్ల లక్ష్మీనరసింహారావు, కోటా వెంకట్, వేల్పుల రామారావు, ఇరుగు పుల్లారావు మంద అశోక్, తాళ్లూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల టీమ్ వర్క్‌తో మూడు ప్రాణాలకు పునర్జన్మ..

**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన సిజేరియన్**

**సకాలంలో స్పందించిన వైద్యులు,**

**108 సిబ్బందికి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి అభినందనలు**

**భద్రాద్రి కొత్తగూడెం** అర్ధరాత్రి వేళలో ఎదురైన అత్యవసర ప్రసవ పరిస్థితిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి అభినందనీయమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి పేర్కొన్నారు. మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు గ్రామానికి చెందిన బాడిషా భీమా, భర్త రమేష్ గర్భిణిగా మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మొదటి శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించినట్లు తెలిపారు. అయితే రెండో శిశువు ప్రసవం విషయంలో పరిస్థితి క్లిష్టంగా మారడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. సమయం వృథా చేయకుండా మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అవసరాన్ని గుర్తించారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**పాలేరు ఆర్.సీ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మండల్ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన దేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన రోజు అని భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన యుగపురుషుడు మన మహాత్మ గాంధీ అంటే కేవలం ఒక వ్యక్తి కాదని ఆయన ఒక గొప్ప సిద్ధాంతం , జీవన విధానం. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించడానికి ఆయన ఆయుధాలుపట్టకుండా సత్యం,అహింస,సత్యాగ్రహం అనే మూడు శాంతియుత మార్గాలతో దేశ ప్రజలను ఏకం చేసి తెల్లదొరలను గడగడలాడించారని ,ప్రపంచ చరిత్రలో రక్తపాతం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత కేవలం మహాత్మ గాంధీ నాయకత్వంలోని భారత దేశానికి దక్కిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా ఈరోజు మనం మరింత గర్వపడాలని,మహాత్మ గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి,స్వాతంత్ర్య ఉద్యమాన్ని అగ్రపధాన నడిపించారని, కాంగ్రెస్ సిద్ధాంతాలైన లౌకికవాదం, సర్వధర్మ సమభావం, పేదల అభ్యున్నతి వంటివన్నీ గాంధీజీ ఆలోచనల నుండి పుట్టినవే అని,గ్రామాలే దేశానికి వెన్నుముక అని నమ్మిన గాంధీజీ కలలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చిందని, కానీ నేడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో మనమంతా ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని,గాంధీజీని చంపిన సిద్ధాంతాలు ఈరోజున దేశాన్ని ఏకపక్షంగా ఏలాలని చూస్తున్నాయని,గాంధీజీ బోధించిన అహింస, మత సామరస్యం నేడు ప్రమాదంలో పడ్డాయని ఇలాంటి సమయంలో గాంధీజీ వారసులుగా కాంగ్రెస్ నాయకులపై ,కార్యకర్తలపై బాధ్యత మరింత పెరిగిందని ,ద్వేషాన్ని ప్రేమతో జయించడమే గాంధీజీ మనకు నేర్పిన పాఠం అని దేశంలో శాంతి,సమానత్వం,,సోదరభావాన్ని కాపాడటం కోసం మనమంతా పునరంకితం కావాలని అన్నారు. గాంధీజీ అన్న ఒక మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ మీరు చేసే పని చిన్నదా,పెద్దదా అన్నది ముఖ్యం కాదని ఆపని చేయడం చాలా ముఖ్యం, కాబట్టి మనమంతా గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని పేద,బలహీన వర్గాల అభ్యున్నతికి , దేశ ఐక్యతకు కట్టుబడి ఉందాం అని, పూజ్య బాపూజీ కన్న గ్రామ స్వరాజ్యం,సురాజ్యం కలలను నిజం చేస్తూ వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని అన్నారు గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హాఫీజుద్దీన్, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య,చాట్ల పరుశురాం సర్పంచులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ స్ఫూర్తితో ముందుకు సాగుదాం:

## కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్** శాంతి, అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని మంచిర్యాల చౌరస్తా సమీపంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం.. ఆయన చూపిన బాటలో అందరం నడుద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల

## పరీక్షల షెడ్యూల్ 2026 వచ్చేసిందోచ్.

హైదరాబాద్, అక్టోబరు 2, (న్యూస్ పల్స్)

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ 2026 నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించనున్న పలు కీలక ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన తాత్కాలిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. జూనియర్ ఇంజినీర్ (ఏఇ), దిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (అంఖఈ) సబ్–ఇన్‌స్పెక్టర్ , కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవెల్ పరీక్షలు ఈ షెడ్యూల్‌లో ఉన్నాయి. నవంబర్‌లో జూనియర్ ఇంజినీర్ పరీక్ష: ూూఅ జూనియర్ ఇంజినీర్ ఎగ్జామినేషన్–2026 పేపర్–1 పరీక్షలను నవంబర్ 2 నుంచి 6 వరకు నిర్వహించనుంది. ఈ పరీక్ష కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో జరుగుతుంది. ఇంజినీరింగ్ విభాగాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతారు. నవంబర్ 20 నుంచి ూఎ పరీక్షలు: ఢిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌లో సబ్–ఇన్‌స్పెక్టర్ (ూఎ) నియామక పరీక్షలను నవంబర్ 20 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు ూూఅ తెలిపింది. ఈ పరీక్ష కూడా కంప్యూటర్ ఆధారిత విధానంలోనే జరుగుతుంది. నవంబర్ 30 నుంచి అఊూఒ పరీక్ష: ఇక 10+2 అర్హతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే కంబైన్డ్ హయ్యర్ సెకండరీ టైర్–1 పరీక్షలు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు జరగనున్నాయి. పోస్టులు, పరీక్షా కేంద్రాలు, షిఫ్టులు తదితర వివరాలను ూూఅ తదుపరి దశలో వెల్లడించనుంది.

### అభ్యర్థులు ఏం చేయాలి?

ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమే కావడంతో పరీక్ష తేదీల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది. అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన తాజా ప్రకటనలు, అడ్మిట్ కార్డులు/ హాల్‌టికెట్లు, పరీక్షా కేంద్రాల వివరాలు, తేదీల మార్పు వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. అధికారిక సమాచారం కోసం అభ్యర్థులు ూూఅ అధికారిక వెబ్‌సైట్ బబఇ.ఐనీల.తినిను క్రమం తప్పకుండా సందర్శించాలని కమిషన్ సూచించింది.

## మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ జాయింట్‌గా 'కామన్ మొబిలిటీ పాస్'ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారికంగా ప్రారంభించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. క్యూఆర్ పరిధిలోని ప్రయాణికులకు ఎటువంటి అంతరాయం లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ఈ కామన్ పాస్ ప్రధాన ఉద్దేశం. ఒకే ఒక్క పాస్ సహాయంతో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నడిచే అన్ని రకాల ఆర్టీసీ సిటీ బస్సుల్లో (పుష్పక్ మినహా), అలాగే మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రభుత్వం రోజువారీ, నెలవారీ పాస్‌లను అందుబాటులోకి తెచ్చింది. రోజువారీ ఉమ్మడి పాస్– దీని ధర రూ. 400గా నిర్ణయించారు.

## మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

**కూకట్‌పల్లి :** మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## తెలంగాణలో స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల..

### అభ్యర్థులకు ముఖ్యమైన తేదీలివే

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్న ఇన్ సర్వీస్ టీచర్లకు ముఖ్యమైన అప్డేట్ వచ్చింది. వీరి కోసం ప్రత్యేకంగా నిర్వహించే 'టెట్–2' పరీక్షకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షకు అర్హులైన టీచర్ల నుంచి ఈ అక్టోబర్ 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లను స్వీకరించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, టెట్ కమిటీ ఛైర్మన్ నవీన్ నికోలస్ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. టెట్ ఆన్‌లైన్ పరీక్షలను నవంబరు 16 నుంచి 21వ తేదీ వరకు వేర్వేరు విడతల్లో నిర్వహించనున్నారు. ఈ స్పెషల్ టెట్ ఫలితాలను డిసెంబరు 9 నుంచి 11వ తేదీల మధ్య విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.